# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 117 | శనివారం 26 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3


## ఢిల్లీ మేయర్ పీఠం బీజేపీ కైవసం...

# కాంగ్రెస్‌కు 8 ఓట్లు




**ఢిల్లీ మేయర్‌గా బీజేపీ నేత రాజా ఇక్బాల్ సింగ్ విజయం**

**పోలైన 142 ఓట్లలో బీజేపీకి 133, కాంగ్రెస్‌కు 8 ఓట్లు**

**ఎన్నికలను బహిష్కరించిన ఆమ్ ఆద్మీ పార్టీ**

**రెండేళ్ల తర్వాత ఎంసీడీపై మళ్లీ బీజేపీ పట్టు**

ఢిల్లీ నూతన మేయర్‌గా బీజేపీకి చెందిన రాజా ఇక్బాల్ సింగ్ శుక్రవారం ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ)లో జరిగిన ఎన్నికల్లో ఆయన భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో మొత్తం 142 ఓట్లు పోలవగా, రాజా ఇక్బాల్ సింగ్‌కు 133 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి మన్‌దీప్‌కు కేవలం 8 ఓట్లు మాత్రమే లభించాయి. ఒక ఓటు చెల్లనిదిగా అధికారులు ప్రకటించారు. అయితే, బీజేపీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఈ మేయర్ ఎన్నికను బహిష్కరించింది. ఈ విజయంతో, రెండేళ్ల విరామం తర్వాత ఎంసీడీపై బీజేపీ తిరిగి పట్టు సాధించినట్లయింది.



# అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించిన చంద్రబాబు

ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని, ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర?యానికైనా కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీతో అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని చెప్పారు. నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఈ సందరరేగా అన్నారు. పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర? మద్దతు ఉంటుందని అన్నారు.

**రాజధాని అభివ ృద్ధి పనులు వివరించిన సీఎం** మే 2న చేపట్టే రాజధాని పనుల పునఃప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని, రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని..., ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పునఃప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు.

# పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్

**సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి**

**30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్**

**మోదీ, చంద్రబాబు నాయకత్వంలో**

**పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తామన్న పవన్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు.



# పాక్ చెరలో భారత జవాన్..

# ఆందోళనలో కుటుంబం



**పొరపాటున పాక్ సరిహద్దు దాటిన బీఎస్ఎఫ్ జవాన్**

**పాక్ రేంజర్ల అదుపులో భారత జవాను పూర?ం సాహూ**

**జవాన్ విడుదల కోసం ఇరు దేశాల మధ్య చర్చలు**

**కుమారుడిని రక్షించాలంటూ కేంద్రానికి కుటుంబం విజ్ఞప్తి**

**జవాన్ క్షేమంపై కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన**

# 5 కోట్లు ఇస్తారా.. ఫైన్ కడతారా?



**స్టోన్ క్రషర్ యజమానికి రజని బెదిరింపు**

**వదిన తరపున ఒత్తిడి పెంచిన మరిది విడదల గోపి**

**రిమాండ్ రిపోర్టులో ఏసీబీ వెల్లడి**

'మీరు ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోవాలంటే నాకు 5కోట్లు ఇవ్వండి.. లేదంటే 50 కోట్లు జరిమానా చెల్లించేందుకు సిద్ధంగా ఉండండి' అంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజని స్టోన్ క్రషర్ యజమాని చలపతిరావును బెదిరించినట్లు న్యాయస్థానానికి ఏసీబీ తెలియజేసింది. తన మరిది విడదల వేణుగోపీనాథ్ అలియాస్ గోపి, నాటి ప్రాంతీయ విజిలెన్స్ అధికారి పల్లె జాషువా(ఐపీఎస్), పీఏ రామక ృష? ద్వారా అధికార దుర్వినియోగానికి, బెదిరింపులకు పాల్పడినట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో మూడో నిందితుడైన గోపిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచిన ఏసీబీ అధికారులు.. రిమాండ్ రిపోర్ట్ కూడా సమర్పించారు. 'చిలకలూరిపేట వైసీపీ ఎమ్మెల్యేగా ఎన్నికైన విడదల రజని తన నియోజకవర్గంలోని యడ్లపాడు వద్ద స్టోన్ క్రషర్ నిర్వహిస్తున్న చలపతిరావును 2020 సెప్టెంబరు 4న రూ. 5కోట్లు డిమాండ్ చేశారు. తాను సక్రమంగా వ్యాపారం చేస్తున్నానని, అన్యాయంగా 5కోట్లు చెల్లించలేనని వ్యాపారి స్పష్టంచేశారు. డబ్బులు ఇవ్వకుంటే వ్యాపారం మూసేసుకోవాలని రజని తరఫున మరిది గోపి హుకుం జారీ చేశారు. మరోవైపు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు రామక ృష? సైతం ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టాడు.

## బోరుగడ్డకు సుప్రీంలో చుక్కెదురు

రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మధ్యంతర బెయిల్ కోసం అతడు దాఖలు చేసుకున్న పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,






- కార్డుల్లో చనిపోయిన వారి పేర్లు
- ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా..
- ప్రతి నెలా సరుకులు తీసుకుంటున్న వైనం
- ఈకేవైసీతో తొలగింపునకు ప్రభుత్వం చర్యలు
- మరో ఐదు రోజులే గడువు


వివరాలు 2లో

# 5 కోట్లు ఇస్తారా.. ఫైన్ కడతారా?

ఈ క్రమంలో రజని అప్పటి గుంటూరు విజిలెన్స్–ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి పల్లె జాషువాను రంగంలోకి దించి తనిఖీల పేరుతో హడలెత్తించారు. విజిలెన్స్ ఉన్నతాధికారులకు చెప్పకుండా, ఎలాంటి అనుమతీ తీసుకోకుండా జాషువా తనిఖీల ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. దిక్కుతోచని స్థితిలో క్రషర్ వ్యాపారి రూ.2 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారు. 2021 మార్చిలో రజని ఇంటికెళ్లి గోపి చేతికి ఆ మొత్తం నగదు అందజేశారు. డబ్బు అందిందని రజనికి గోపి ఫోన్‌చేసి నిర్ధారించారు. ఆ తర్వాత తమకు కూడా చెరో పది లక్షలు ఇవ్వాలని చలపతిరావును గోపి, జాషువా డిమాండ్ చేశారు. దీంతో వారికి నగదు రూపంలో చెల్లించారు. విషయం ఎక్కడ చెప్పినా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటావని గోపి, జాషువా బెదిరించడంతో చలపతిరావు మిన్నకుండిపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ఫిర్యాదు చేశారు. విజిలెన్స్–ఎన్ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం నివేదిక అందిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏసీబీని ఆదేశించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ... ప్రాథమిక దర్యాప్తు చేసి విడదల గోపి బెదిరింపులపై ఆధారాలు సేకరించారు. హైదరాబాద్‌లో ఉన్న అతడిని అరెస్టు చేశారు’ అని రిమాండ్ రిపోర్టులో వివరించారు. విడదల రజని మరిది గోపిని వారంపాటు తమ కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వసూలు చేసిన డబ్బులు ఏయే మార్గాల్లో ఎవరెవరికి చేరాయో తేల్చడానికి కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇంకోవైపు.. జైలులో ఉన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని గోపి కోర్టును కోరారు. ఆయన తరఫున న్యాయవాది మన్మ?థరావు పిటిషన్ వేశారు. రెండు పిటిషన్లపై విచారణను ఏసీబీ న్యాయస్థానం ఈనెల 28వ తేదీకి వాయిదా వేసింది.

**అరెస్ట్ నుంచి విడదల రజినికి రక్షణ**

విజిలెన్స్ తనిఖీ పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేశారని నమోదైన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, ఆమె పీఏ రామక ృష?కు అరెస్ట్ నుంచి హైకోర్టులో ఉపశమనం లభించింది. వీరిద్దరికి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3)(సీఆర్‌పీసీ సెక్షన్ 41(ఏ)) కింద నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఏసీబీ అధికారులను ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని, కేసుకు సంబంధించిన విషయాలను బయట మాట్లాడవద్దని పిటిషనర్లకు షరతులు విధించింది. దర్యాప్తునకు ఆటంకం కలిగించవద్దని, సాక్షులను ప్రభావితం చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది.

వారం రోజుల్లో నివాస వివరాలను అఫిడవిట్ రూపంలో దర్యాప్తు అధికారికి అందజేయాలని పేర్కొంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న విడదల రజిని మరిది గోపిని పోలీసులు అరెస్ట్ చేసిన నేప?థ్యంలో ఆయన వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను నిరర్ధకమైనదిగా ప్రకటించింది. ముందస్తు బెయిల్ పిటిషన్లను పరిష్కరించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ఉత్తర్వులు ఇచ్చారు. విజిలెన్స్ తనిఖీ పేరుతో తనను బెదిరించి రూ.2.20కోట్లు అక్రమంగా వసూలు చేశారని పల్నాడు జిల్లా యడ్లపాడులోని లక్ష్మీబాలాజి స్టోన్ క్రషర్ మేనేజింగ్ పార్ట్నర్ నల్లపనేని చలపతిరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విడదల రజిని, మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.

# ఆత్మలకు రేషన్

చనిపోయిన వారి పేరిట ఉపాధి హామీ పథకం బిల్లులు చెల్లించిన ఘటనలు జిల్లాలో చాలానే వెలుగుచూశాయి. అదే మాదిరిగా రేషన్ విషయంలో కూడా జరుగుతోంది. మరణించిన వారిపేర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, వలస వెళ్లిన వారు, పెళ్లిచేసుకుని అత్తారిళ్లకు వెళ్లిపోయిన ఆడపిల్లల పేర్లు రేషన్‌కార్డుల్లో దర్శనమిస్తోన్నా యి. కార్డుల్లో వారిపేర్లను తొలగించకపోవడంతో ప్రతినెలా రేషన్ సరుకులను సంబంధిత కుటుంబీకులు తీసుకుంటున్నారు.

**జిల్లాలో పరిస్థితి** పార్వతీపురం మన్యం జిల్లాలో 2,81,251 రేషన్‌కార్డులున్నాయి. వీటిలో తెలుపుకార్డులు 2,25,312, అంత్యోదయం కార్డులు 55,939 ఉన్నాయి. వీటికి ప్రతి నెల 5,215 టన్నులకు పైబడి బియ్యం, ఇతర సరుకులను పంపిణీ చేస్తున్నారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో చాలామంది అనర్హులు రేషన్ సరుకులు పొందుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్నవారు సైతం రేషన్‌కార్డుల్లో నిరుపేదలుగా ఉండి రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్లు తదితర పథకాల లబ్ధి పొందుతున్నారు. వైసీపీ పాలనలో రేషన్‌కార్డులు, పింఛన్ల విషయంలో వలంటీర్లు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఉండేది. వలంటీర్లు తలచుకుంటే అనర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు మంజూరయ్యేవి. కార్డులో ఉన్న వ్యక్తి మరణించినా, పెళ్లి చేసుకొని ఆడపిల్లలు అత్తారిళ్లకు వెళ్లిపోయినా, ప్రభుత్వ ఉద్యోగం పొందినా, శాశ్వతంగా వలస వెళ్లినా అలాంటి వారి పేర్లను తొలగించాల్సి ఉంది. ఈ ప్రక్రియను గత ప్రభుత్వం గాలికొదిలేసింది. ఇది ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. అనర్హులు రేషన్ పొందుతుంటే తొలుత డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు గుర్తించి అధికారులు ద ృష్టికి తీసుకెళ్లి కార్డు నిలుపుచేయాల్సి ఉంది. కానీ, తమకెందుకు అని వారు మిన్నకుంటున్నారు. ప్రస్తుతం సామాజిక పింఛనుదారుడు ఎవరైనా మరణిస్తే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో డెత్ సర్టిఫికెట్ తీసుకున్నప్పుడు ఆ వివరాల ప్రకారం వారి పేర్లను తొలగిస్తున్నారు. కానీ, రేషన్‌కార్డుల్లో మాత్రం వారు పేర్లు కొనసాగుతున్నాయి.

**పక్కదారి పడుతున్న రేషన్** జిల్లాలో రేషన్ బియ్యం చాలా వరకు పక్కదారి పడుతున్నాయి. కొందరు డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు, చిల్లర వర్తకులు ఈ దందాను సాగిస్తున్నారు. కార్డుదారుల నుంచి కేజీ బియ్యం రూ.14 నుంచి రూ.16 వరకు కొనుగోలు చేసి రీస్లైకింగ్‌కు తరలిస్తున్నారు. సాలూరులో కొనుగోలు చేసిన బియ్యాన్ని నేరేళ్లవలస మీదుగా ఒడిశాకు తరలిస్తున్నారు. జిల్లాలో 2022లో రూ.23.72 లక్షలు, 2023లో రూ.32.44 లక్షలు, 2024లో రూ.14.77 లక్షల విలువైన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేశారు.

**పారదర్శకతకు ప్రభుత్వం చర్యలు** రేషన్ పంపిణీలో పారదర్శకతకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. నిజమైన పేదలకే పథకాలు అందించేందుకు చర్యలు చేపడుతుంది. ఇప్పటికే అనర్హుల పింఛన్ల విషయంపై పరిశీలన చేయించింది. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న నేపథ్యంలో ఈకేవైసీని గత నెల 17 నుంచి ప్రారంభించింది. ఈ ప్రక్రియ ఈ నెల 30తో ముగియనుంది. ఈకేవైసీ చేయించడానికి డీలర్లకు ప్రభుత్వం లాగిన్ ఇచ్చింది. ఐదేళ్లలోపు పిల్లలు, 84 ఏళ్లు పైబడిన వారికి మినహాయింపు ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలో 2,81,251 లక్షల రేషన్‌కార్డుల్లో 8,16,859 మంది సభ్యులు ఉన్నారు. వారిలో 12,053 మంది ఐదేళ్లు లోపు పిల్లలు, 665 మంది 84 ఏళ్లు పైబడిన వ ృద్ధులు ఉన్నారు. వారికి ఈకేవైసీ నుంచి మినహాయింపు ఉంది. మిగిలిన 8,04,141 మందిలో ఇప్పటి వరకు 7.55 లక్షల మందికి పైబడి ఈకేవైసీ పూర్తయ్యింది. మరో 49 వేల మందికి పైగా ఈకేవైసీ చేయాల్సి ఉంది. సాలూరు అర్బన్, రూరల్‌లో అధికంగా ఏడు వేల మందికి పైబడి ఈకేవైసీ చేయాల్సి ఉంది. మరో ఐదు రోజులే గడువు ఉండడంతో ఈకేవైసీ పూర్తి చేయించడానికి పౌరసరఫరాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**ఈకేవైసీ పూర్తి చేయిస్తాం**

సాలూరు అర్బన్, రూరల్‌లో ఈ నెలాఖరుకల్లా ఈకేవైసీ పూర్తి చేయిస్తాం. ఇప్పటికే రేషన్‌కార్డుల్లో ఉన్న 84 వేల మంది సభ్యుల ఈకేవైసీ పూర్తి చేయించాం. ఇంకా ఏడు వేల మందికి పైగా సభ్యుల ఈకేవైసీ ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయిస్తాం.

**–రంగారావు, సివిల్‌సప్లయి డిప్యూటీ తహసీల్దార్, సాలూరు**

## ఏప్రిల్ 27 మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహణ.

**కేసముద్రం, ఏప్రిల్ 25(పల్లె వెలుగు):** కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ లో 2025–26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈనెల 27న ఆదివారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు 8, 9, 10 తరగతులలో ఖాళీలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు మీ సేవా కేంద్రం నుండి హాల్ టికెట్లను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిఈఎల్ఏఎన్ జిఏఎన్ఏఎంఎస్.సిజిజి.జిఓ వి.ఇన్ ద్వారా పొంది పరీక్షకు సిద్ధంగా ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం.

### చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి.



**కేసముద్రం, ఏప్రిల్ 25 పల్లె వెలుగు**: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, కేసముద్రం మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ ప్రసన్నరాణి లు అన్నారు. కేసముద్రం స్టేషన్ అంగడి సెంటర్ కు దగ్గరలో పిడిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. అలాగే కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డులో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన విధానమని, వేసవి కాలంలో వాహనదారులకు, ప్రయాణికులకు ఎంతో మందికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని నిర్వాహకులను అభినందించారు.




## “ప్రపంచ మలేరియా దినోత్సవ “ర్యాలీ ర్యాలీని జెండా- ఊపి ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. గోపాలరావు




**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 25(పల్లె వెలుగు)** ములుగు జిల్లా కేంద్రంలో ఈ ర్యాలీ జిల్లా ప్రధాన ఏరియా హాస్పటల్ ములుగు నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ వరకు, దోమల అంతం -మన పంతం, దోమతెరలు వాడండి ,పరిసరాలను– పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారంబి డ్రైడేను పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, నీటి నిల్వ లపై మూతలు పెట్టుకోవాలని, మొదలగు నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వెంకటాపురం( ములుగు) సిబ్బందితో ఏర్పాటుచేసిన మీటింగ్ ను ఉద్దేశించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకోవడం ప్రజలలో అవగాహన పెంపొందించడం కొరకేనని,” మలేరియా వ్యాధి అంతం– అది మనతోనే సాధ్యం” అనే ఈ సంవత్సరం థీమ్ తో పనిచేయాలని,మలేరియా వ్యాధి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చునని వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా పనిచేసి, మలేరియా వ్యాధి వ్యాప్తిని మరియు మలేరియా వ్యాధిని నియంత్రించవచ్చునని తెలిపారు. అనంతరం “మలేరియా వ్యాధిని – అంతం చేయాలని” వైద్య ఆరోగ్య శాఖతో , డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు “ ప్రతిజ్ఞ ను” చేయించారు. నీటి నిల్వలు లేకుండా చేయడం, నీటి నిలువులపై మూతలు పెట్టుకోవడం మరియు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం లాంటి చర్యలు చేపడితే దోమలు పుట్టకుండా చేయవచ్చునని, దోమతెరలు వాడడం, శరీరాన్ని పూర్తిగా కవర్ అయ్యే దుస్తులను ధరించడం, మస్కిటో కాయలను వాడడం లాంటివి చేయబడితే దోమలు కుట్టకుండా చేయవచ్చునని తెలిపారు. దానితోపాటు ప్రతి శుక్రవారం” డ్రైడేను “పాటించడం లాంటివి కూడా చేయాలని తెలిపారు. అటు తరువాత జిల్లా ప్రోగ్రాంబి కీటక జనిత నియంత్రణాధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, వర్షాకాలంలో నీటి నిల్వలు ఉన్న కాలువలపై, ఆంటీ లార్వా స్ప్రే చేయడం, నీటి నిలువలలో ఆయిల్బాల్ వేయడం, వైద్య సిబ్బంది గ్రామాలలో, గ్రామసభలు, శానిటేషన్, పొదుపు సంఘాలు, యువజన సంఘాలతో మీటింగ్ నిర్వహించినప్పుడు దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తీసుకోవలసిన నివారణ చర్యలపై ప్రజలకు మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని, గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలను తీసుకొని, దోమల వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. మలేరియా వ్యాధి తీవ్రత ఉన్న ప్రాంతాలకు దోమతెరలు పంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో. సంపత్, ఏ ఎం ఓ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ .సాంబయ్య సూపర్వైజర్స్ దేవమ్మ ,నిర్మల మేరి, కమల, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్ ,వెంకట్ రెడ్డి ,రాజయ్య, హరి హరినాథ్ ,రవి, పూల్ బంద్, ఉమా ,కౌసల్య, అప్సర, రమా, తిరుమల ,కల్పన ,ఉపేంద్ర, అనురాధ ,శారద, లత మరియు రాయి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపురం ఆరోగ్య కేంద్రాల( ములుగు)ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించిన చంద్రబాబు

మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు క ృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

**మోదీ రాక... భారీ ఏర్పాట్లకు ప్రణాళికలు** అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వెలగపూడిలోని సచివాలయం వెనుక భాగంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే రోజున దాదాపు 30 వేల మందితో ఒక రోడ్‌షో నిర్వహించాలని కూడా యోచిస్తున్నారు. ఇందులో మోదీ, చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రారంభమయ్యే లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు సూచికగా ప్రధాని మోదీ ఒక పైలాన్‌ను కూడా ఆవిష్కరించనున్నారు.

## ఢిల్లీ మేయర్ పీఠం బీజేపీ కైవసం... కాంగ్రెస్‌కు 8 ఓట్లు

గత ఏడాది నవంబర్‌లో జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి మహేశ్ కుమార్ ఖించి కేవలం 3 ఓట్ల తేడాతో గెలుపొందారు. ప్రస్తుతం ఎంసీడీలోని మొత్తం 250 సీట్లలో బీజేపీ బలం 117 కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ బలం 113గా ఉంది. కొంతమంది కౌన్సిలర్లు ఢిల్లీ అసెంబ్లీకి, ఒకరు లోక్‌సభకు ఎన్నిక కావడంతో 12 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మేయర్ ఎన్నికల ఎలక్టోరల్ కాలేజీలో ప్రస్తుతం ఉన్న 238 మంది కౌన్సిలర్లు, 10 మంది ఎంపీలు (ఏడుగురు లోక్‌సభ, ముగ్గురు రాజ్యసభ), 14 మంది ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉంటారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా 11 మంది బీజేపీ, ముగ్గురు ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను ఎలెక్టర్లుగా నామినేట్ చేశారు. గత మూడేళ్లలో బీజేపీ బలం 104 నుంచి 117కు పెరగగా, ఆమ్ ఆద్మీ పార్టీ బలం 134 నుంచి 113కు తగ్గింది. పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలుపొందాక 12 సీట్లు ఖాళీగా ఉన్నాయి. విజయం అనంతరం రాజా ఇక్బాల్ సింగ్ మాట్లాడుతూ, “ఢిల్లీ పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచడం, చెత్త గుట్టలను తొలగించడం, నీటి ముంపు సమస్యను పరిష్కరించడం, ప్రజలకు అన్ని మౌలిక, అత్యవసర సౌకర్యాలు కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. పూర్తి అంకితభావంతో, కష్టపడి పనిచేస్తాం” అని తెలిపారు.

## పాక్ చెరలో భారత జవాన్.. ఆందోళనలో కుటుంబం

పొరపాటున సరిహద్దు దాటి పాకిస్థాన్ రేంజర్లకు చిక్కిన భారత సరిహద్దు భద్రతా దళ (బీఎస్ఎఫ్) జవాన్ పూర?ం సాహూ కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉంది. తమ కుమారుడిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. జవాన్ విడుదల కోసం ఇరు దేశాల మధ్య చర్చలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్‌లో పూర?ం సాహూ విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం నాడు సరిహద్దు వెంబడి రైతుల భద్రత కోసం గస్తీ కాస్తుండగా అతడికి స్వల్ప అస్వస్థత కలిగింది. దీంతో సేద తీరేందుకు సమీపంలోని ఓ చెట్టు కిందకు వెళ్లాడు. అయితే, ఆ ప్రదేశం పాకిస్థాన్ భూభాగమని గుర్తించలేకపోయాడు. ఫలితంగా సరిహద్దు దాటిన ఆయన్ను పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసినప్పటి నుంచి సాహూ కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురవుతున్నారు. “దేశం కోసం సేవ చేస్తున్నాడు. మూడు వారాల క్రితమే సెలవు ముగించుకుని విధుల్లో చేరాడు. ఇప్పుడు పాకిస్థాన్ కస్టడీలో ఉన్నాడని అధికారులు చెప్పారు. మా అబ్బాయి ఎలా ఉన్నాడో తెలియడం లేదు. క్షేమంగా ఉన్నాడా? అసలు బతికున్నాడా? ఏం జరుగుతోంది? ఎప్పుడు ఇంటికి తిరిగొస్తాడో అర్థం కావడం లేదు” అని జవాన్ తండ్రి భోల్ నాథ్ సాహూ ఆవేదన వ్యక్తం చేశారు. “మంగళవారం రాత్రి ఆయన నాతో ఫోన్లో మాట్లాడారు. ఆ తర్వాత మళ్లీ ఫోన్ కలవలేదు. బుధవారం రాత్రి ఆయన స్నేహితుడు ఫోన్ చేసి విషయం చెప్పే వరకు మాకు తెలియదు. అప్పటి నుంచి ఏడుస్తూనే ఉన్నాం. మా ఏడేళ్ల బాబు ‘నాన్నకు ఏమైంది?’ అని అడుగుతున్నాడు. ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదు” అని పూర?ం సాహూ భార్య కన్నీరుమున్నీరైంది. సాహూ విడుదల కోసం ఇరు దేశాల భద్రతా బలగాల మధ్య చర్చలు జరుగుతున్నాయని అధికారులు గురువారం రాత్రి ధ ృవీకరించారు. అయితే, ప్రస్తుతం ఆయన పరిస్థితిపై స్పష్టత లేదు. ఇదిలా ఉండగా, ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. తమ కుమారుడిని సురక్షితంగా విడిపించి తీసుకురావాలని ఆ కుటుంబం కేంద్రాన్ని కోరుతోంది.

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్

ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివ ృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉదాటించారు. “అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం” అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బోరుగడ్డకు సుప్రీంలో చుక్కెదురు

మంత్రి లోకేశ్‌తో పాటు మరికొందరిని అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్టు చేశారు. అయితే తన తల్లికి అనారోగ్యమని చెబుతూ అతడు మధ్యంతర బెయిల్ పొందాడు. నకిలీ మెడికల్ సర్టిఫికెట్ స ృష్టించి.. కోర్టును తప్పుదోవ పట్టించి.. మధ్యంతర బెయుల్ పొడిగింపు పొందిన అతడు.. హైకోర్టు ఆగ్రహంతో గత నెల 12న రాజమండ్రి జైల్లో లొంగిపోయాడు. గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ పీవీ రాఘవశర్మ పేరిట సర్టిఫికెట్ స ృష్టించిన నేపథ్యంలో.. ఆ వైద్యుడి వాంగ్మూలాన్ని రికార్డు చేయించి పంపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని హైకోర్టు ఆదేశించింది. అది అందిన తర్వాతే బోరుగడ్డ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపుతామని స్పష్టంచేసింది. ఈ క్రమంలో బోరుగడ్డ మధ్యంతర బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ పిటిషన్ శుక్రవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్ తీసుకున్నారనే ఆరోపణలపై హైకోర్టులో విచారణ జరుగుతున్నందున.. బెయిల్ అంశంపైనా అక్కడే తేల్చుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. కాగా, బోరుగడ్డ అనిల్ కేసును అనంతపురం జిల్లా ఫ్యామిలీ కోర్టు మే 9వ తేదీకి వాయిదా వేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అనంతపురం నాలుగో పట్టణ పోలీసు స్టేషన్లో అతడిపై కేసు నమోదైంది.

## యన్ సీ ఓ ఆర్ డి జిల్లా స్థాయి సమావేశం



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 25 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో యన్. సీ. ఓ. ఆర్. డి. జిల్లా స్థాయి కమిటీ ఎస్పీ జగదిష్ తో కలసి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శుక్రవారంనిర్వహించారు. నేరాలు, అంతర్జాతీయ పరిణామాల తో సంబంధం ఉన్న నిర్దిష్ట పెద్ద కేసుల కార్యాచరణ విషయల గురించి చర్చించారు. మాదకద్రవ్యాల ద్వారా గాలింపు చర్యలు%అ% చేపట్టాలన్నారు. కాదక ద్రవ్యాల అధిక ప్రాధాన్యతఇవ్వాలన్నారు.

# నవగ్రహాలకు చాలా జ్యోతిష్య శాస్త్రంలో చాలా ప్రాధన్యత ఉంది.



మంత్రాలయం ఏప్రిల్ 25 పల్లె వెలుగు (ప్రతినిధి) జాతక రీత్యా అన్ని గ్రహాలు అనుకూల ఫలితాలు ఇవ్వవు. అవి జాతకరీత్యా చెడు ప్రభావాన్ని కలుగ జేస్తాయని పండితులు చెబుతున్నారు. ఆగ్రహాలను శాంతింపచేసేందుకు ఉపశమనంగా కొన్ని ప్రత్యేకమైన రాళ్లతో (రత్నాలతో) తయారుచేసిన ఉంగరాలను ధరించాలని జ్యోతిష్య నిపుణులు చెబుతుంటారు. ఆరత్నాలన్నీ బలిరాజు శరీరంనుంచి పుట్టాయని పురాణాలు చెబుతున్నాయి. అయితే వాడుకలో ఎక్కువుగా నవరత్నాలు ఉన్నాయి. కాని పురాణాలు తెలిపిన ప్రకారం మొత్తం 21రత్నాలు ఉన్నాయి. అసలు ఈరత్నాలు ఎలా పుట్టాయి. వాటికి విష?మూర్తికి గల సంబంధం ఏమిటో తెలుసుకుందాం! పురాణాలప్రకారం 15 వేల సంవత్సరాల క్రితం బలిరాజు యజ్ఞం చేశాడు. దేవరాజు ఇంద్రుని ఆదేశం ప్రకారం.. విష?మూర్తి వామన రూపాన్ని ధరించాడు. బలిరాజు తల పెట్టిన యజ్ఞం ప్రక ృతి వినాశనానికి అని భావించిన వామన రూపంలో ఉన్న విష?వు బలిరాజును మూడు అడుగుల నేలను ఇమ్మని అడిగాడు. అప్పుడు బలి చక్రవర్తి ఇస్తానని వాగ్దానం చేశాడు. వామన రూపంలో ఉన్న విష?మూర్తి ఒక అడుగు భూమిని ఆకాశంగా మరో అడుగు భూమిని భూమిగా మార్చాడు. తన శరీర ఆక ృతిని పెంచిన వామనుడు ఒక అడుగు ఆకాశంలో మరో అడుగు భూమిలో పెట్టాడు. ఇక మూడో అడుగు పెట్టేందుకు స్థలం లేక బలిరాజు తన శిరస్సు వంచగా ఆయన తలపై మూడో అడుగు వేసి పాతాళలోకానికి నెట్టేశాడు. విష?మూర్తి స్పర్శతో పాతాళంలోకి నివసించమని ఆయన శరీరం మొత్తం రత్నాలతో నిండిఉంటుందని, బలిరాజును ఆదేశించగా, ఇంద్రుడు తన ఆయుధంతో బలిరాజు శరీరాన్ని చీల్చాడు. అప్పుడు బలిరాజు శరారం మొత్తం 21 ముక్కలై భూమిపై పడింది. ఆ ప్రదేశం నుంచి రత్నాలు ఉదవించాయి. పురాణాల ప్రకారం బలిరాజు శరీరం ఏభాగం నుంచి ఏరత్నం ఉదవించిందో తెలుసుకుందాం. వజ్రం బాలిరాజు మెదడు భాగాల నుండి ఉదవించింది. ముత్యం త్యాగం యొక్క మనస్సు నుండి పుట్టినది రూబీ (కెంపు) బాలి రాజు రక్తం నుండి పచ్చ బాలి రాజు పిత్త మూలకం నుండి ప్రవల్ పగడం సముద్రంలో పడిపోయిన త్యాగం యొక్క రక్తపు బిందువు. పుష్యరాగం బలి మాంసం ముక్కల నుండి నీలం బాలి కళ్ళ నుండి పుట్టినది. చంద్రకాంత మణి మూన్? స్టోన్? కంటి కనుపాప నుండి ఉదవించింది. గోమేధికం త్యాగం చేసిన వ్యక్తి కొవ్వు నుండి తయారు చేయబడింది.టర్కోయిస్ (బ్లూ స్టోన్) బాలి రాజు నరాల ముక్కల నుండి టర్కోయిస్ ఉత్పత్తి చేయబడింది. భీష్మక రాజులు ధరించే హారంలో ప్రత్యేకంగా ఉండే రత్నం బలిరాజు తల నుండి మసార్ మణి,బాలి రాజు మలం నుండి. లాజావర్త మణి: బాలి రాజు జుట్టు నుండి. ఉలుక్ మణి, బాలి రాజు నాలుక ద్వారా వైడూర్య (వైడూర్యం) బాలి రాజు యజ్ఞోపవీతం నుండి. పరాస్ (పావస్మణి): బాలి రాజు హ ృదయం నుండి క్రిస్టల్ రత్నం బాలి రాజు చెమట నుండి ఉపలక్ మణి, బలిరాజు కఫం నుండి ఇషివ్, వీర్యం బిందువుల నుండి ఆయిల్ మణి, బాలి రాజు చర్మం నుండి ఘ ృత్ మణి కుక్షి విభాగం నుండి వీటిలో ఎక్కువుగా నవరత్నాల్లో ఉపయోగించే ముత్యం, కెంపు, వైఢూర్యం, గోమేధి, వజ్రం ,పగడం, పుష్యరాగం. పచ్చ మాత్రమే వాడుకలో ఉన్నాయి. మిగతా రత్నాలను క ృతయుగంలో రాజుల కాలంలో ఉపయోగించారని పండితులు చెబుతున్నారు.

# అరుణాచలంలో రమణాశ్రమానికి ఎదురుగా ఈగణపతి ఆలయం.



మంత్రాలయం ఏప్రిల్ 25 పల్లె వెలుగు (ప్రతినిధి) మధ్యలో ఉన్న అరుగుకు ఒక విశేషం ఉన్నది. 1907 ప్రాంతంలో కావ్యకంఠ గణపతి ముని, వారి తమ్ముడు ఒక ఏకాదశినాడు ఆకలి బాధతో ఎందరో ఇళ్ళకు వెళ్ళి అన్నం పెట్టమని అడుగగా, ఉపవాసం వల్ల ఎవ్వరూ పెట్టలేకపోతారు. చివరకు వారి తమ్ముడు కడుపునొప్పితో చుట్టుకు పోతుంటే, ఒక ఇంటిఅరుగు మీదపడుకోబెడతారు.ఆఇంటాయనసుందరేశ్వరుడు ఏకాదశినాడు ఎవరైనా బ్రాహ్మణులకు భోజనం పెట్టే నియమం వారికి ఉన్నదని, వీరిని భోజనానికి ఆఇంట్లోకి తీసుకెళ్తారు. లోపల నుండి వారి ధర్మపత్ని మీనాక్షి పేరుతో వచ్చి, నవకాయ పిండి వంటలతో కడుపునిండా భోజనం పెట్టి, అరుగుమీద పడుకోమని చెప్పి,స్వయంగా తమలపాకులు, వక్క కూడా ఇస్తుంది.అవి తిని,ఇంతటి మధుర భోజనం మునుపు ఎన్నడూ తినలేదని ఆలోచిస్తూ గాఢనిద్రలోకి జారుకుంటారు. ఉదయం మెలుకువ వచ్చేసరికి అక్కడ తమలపాకుతొడిమెలు ఉంటాయి కానీ ఆదంపతులు ఉండరు. పైగా ఆఇల్లు ఒక గణపతి ఆలయంగా మారిపోయి ఉంటుంది. సాక్షాత్ ఆశివపార్వతులు మీనాక్షి సుందరేశ్వర పేర్లతో వారి బిడ్డల ఆకలి తీర్చిన సంఘటన.

# ప్రపంచ మలేరియా దినోత్సవం ుసదస్సు -ర్యాలీలు.



బేతంచెర్ల ఏప్రిల్ 25(పల్లె వెలుగు . ప్రపంచ మలేరియా దినోత్సవం సందఠరేగా బేతంచెర్ల పట్టణం లోని కోటపేట వీధి లోగల మార్కెట్ యార్డ్ నందు, ప్రపంచ మలేరియా దినోత్సవం గురించి అవగహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు.ఈ సదస్సు నందు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా దోమల యందు మలేరియా పరాన్నజీవి ఎలా నివసిస్తుంది అని,డాక్టర్ సర్ రోనాల్డ్ అనే శాస్త్రవేత్త హైదరాబాదు నందలి పరీక్షా కేంద్రంలో, పరీక్ష నిర్వహించి మలేరియా వ్యాధి గురించి విపులంగా వివరించారు.ఆ శాస్త్రవేత్త పేరున ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నది. దోమ పుట్టరాదు దోమ కుట్టరాదు దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా, బోదకాలు వంటి వ్యాధుల నుండి రక్షించుకొనుటకు,ప్రజలు దోమతెరలు వాడవలయునని మరియు దోమలు కుట్టకుండాచూసుకోవాలని, వారానికి ఒకసారి ఫ్రైడే ఫ్రైడే పాటించాలని, పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో డాక్టర్ అబ్దుల్ అలీమ్ ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల వచ్చే మలేరియా వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లునని అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగహన ర్యాలీని శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ నుద్దేశించి డాక్టర్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ, మలేరియా వ్యాధి చలి వణుకుడుతో కూడిన జ్వరం రావడం మరియు కొన్ని సందరాలేలో ప్రాణాంతకంగా మారుతుందన్నారు. కొన్ని సందరాలేలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కలుగు తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేదీని, ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రపంచ మలేరియా దినోత్సం గా జరుపు కోవాలని పిలుపు నిచ్చిందన్నారు. మలేరియా అంతం మనతోనే అనే థీమ్ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. అలాగే కొన్ని సంవత్సరాల నుండి మలేరియా వ్యాధి కేసులు తగ్గు ముఖం పట్టాయన్నారు. ఈ కార్యక్రమం నందు నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,మలేరియా నియంత్రణ అధికారి వెంకటేశ్వర్లు తోపాటు డాక్టర్ వైబి.ప్రియాంక, పిహెచ్ ఎస్ స్వర?మంజరి, ఎంపిహెచ్ఈఓ అబ్దుల్ గఫార్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం ఎన్నడో?

## ప్లాస్టిక్ పెనుభూతంపై నంది పత్రిక ప్రత్యేక కథనం

నంద్యాల రూరల్, ఎప్రిల్ 25 (పల్లె వెలుగు : మారుతున్న కాలం, పెరుగుతున్న జనాభాకు తోడు శాస్త్ర సాంకేతిక రంగాలు కొత్తపుంతలు తొక్కుతున్న తరుణంలో ఆహారపు అలవాట్లు మారిపోయి ప్లాస్టిక్ వాడకం కూడా పెరిగిపోవడంతో ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్లాస్టిక్ కవర్లు, పేపర్లను కూరగాయలు లేదా ఇతర వస్తువుల ప్యాకింగ్‌కు మాత్రమే వాడతారనుకొంటే పొరపాటు. వేడి వేడి ఇడ్లీలు తయారు చేసే సమయంలో పాత్రల్లో కూడా ప్లాస్టిక్ కవర్లు వేస్తున్నారు. దీంతో ప్లాస్టిక్‌లో ఉన్న కెమికల్, ఇతరత్రా ఆరోగ్యానికి కీడు చేసేవి నేరుగా ఇడ్లీలోకి చేరుతున్నాయి. వేడి వేడి సాంబారు, అన్నం, పప్పు ఇతరత్రాల పార్శిల్‌లో కూడా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారు. ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం మోపుతామని, ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా మారుస్తామని ఏళ్ల తరబడి అధికారులు, పాలకులు చెబుతున్నారే కాని ఆ దిశగా ఎలాంటి పురోగతి లేదు. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నా అధికారులు, పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితం అవుతున్నారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా హోటళ్లు, అంగళ్లలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోంది.

**పట్టించుకోని పాలకా, ఆహార శాఖల అధికారులు** హోటళ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడంలో జిల్లాలో పాలికె సంబంధిత అధికారులు, ఆహార శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పెద్ద హోటళ్లు మొదలుకొని ఫుట్‌పాత్ హోటళ్ల వరకు ప్లాస్టిక్ వాడకం రోజురోజుకు పెరిగిపోతోంది. ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థాలు వేసి పార్శిల్ చేయడం వల్ల పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యులు తెలియజేస్తున్నారు. వాటిని నియంత్రించడంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. భగభగ మండే వేడిలో ప్లాస్టిక్ కవర్‌లో ఉంచి ఇడ్లీ తయారు చేయడంతో మరింత అనారోగ్య సమస్య ఏర్పడుతుందని తెలిసినా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నగరంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నియంత్రిస్తామని సంబంధిత అధికారులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుండటంతో పాటు తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.




హోటళ్లలో ప్లాస్టిక్ వాడకంతో పాటు బేకరీల్లో కూడా ఇష్టారాజ్యంగా ప్లాస్టిక్ వాడుతున్నారు. చిన్న చిన్న బేకరీల నుంచి పేరుగాంచిన బేకరీల వరకు వేడి వేడి బ్రెడ్లు, సమోసాలు, ఆలూ బన్లు తదితరాలను, బేకరీల్లో తయారు చేసిన వేడి వేడి ఆహార పదార్థాలు అన్ని కూడా ముందుగానే ప్లాస్టిక్ కవర్లలో సిద్ధంగా ఉంచి అమ్మకాలు చేస్తుంటారు.

**మామూళ్లు ముడితే చాలు అంతా ఓకే..** ఆహార శాఖ అధికారులు ప్రత్యక్షంగా చూసినా వారికి చేతులు తడిపితే చాలు అలా పరిశీలించి ఇలా వెళ్లిపోతారనే విమర్శ ఉంది. హోటళ్లతో పాటు బేకరీల్లో వేడివేడి పదార్థాలు ఉంచి పార్శిల్ చేసే వారిపై ఉక్కుపాదం మోపకపోతే ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపుతుందని, తక్షణం హోటళ్లలో వాడే ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపేలా అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. జిల్లాలో పాలికె పరిధిలో ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తామని అధికారం చేపట్టిన ఏడాది నుంచి ప్రతి ఒక్క అధికారి హామీలు గుప్పిస్తున్నారే కాని ఆచరణలో మాత్రం అమలు చేయకపోవడంతో నగరంలో షరా మామూలుగానే ప్లాస్టిక్ వాడకం చేస్తున్నారు. అధికారులకు అంతో ఇంతో మామూళ్లు ఇచ్చి వ్యాపారులు ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తున్నారు. ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపే ప్లాస్టిక్ వాడకం పెద్ద ఎత్తున జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నగరాల్లోనే ప్లాస్టిక్ నిషేధం కాకపోతే గ్రామాలు, పట్టణాల్లో ఏస్థాయిలో అమ్మకాలు సాగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా సంబంధిత అధికారులు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పక్కాగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆ మహమ్మారి రోజురోజుకు
పెరుగుతున్న వైనం
హోటళ్లు, బేకరీల్లో ప్లాస్టిక్ కవర్లలోనే ప్యాకింగ్
పాత్రలో కూడా ప్లాస్టిక్ కవర్ వేసి
ఇడ్లీల తయారీ.....
ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం ఎన్నడో?
ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం ఎన్నడో?
ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం ఎన్నడో? వేచి చూదాం...

# ఎండలు బాబోయ్ ఎండలు

## భానుడి ప్రతాపానికి బజార్లు వీధులు ఖాళీ



దొర్నిపాడు ఏప్రిల్ 25 పల్లె వెలుగు ) భానుడి ప్రతాపానికి బజార్లు గ్రామాల్లో ఉన్న వీధులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి ఎండలు బాబోయ్ ఎండలు అంటూ ప్రజలు పిల్లలు గత రెండు రోజుల నుండి 41 డిగ్రీల నుండి 43 డిగ్రీల ఉష్?గ్రతలు ఉండటంతో ఆస్తమా ఉన్నవారు, ఊబకాయంఉన్నవారు ఇబ్బందులకు గురవుతున్నారు ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు శిబిరాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు ఇస్తే ప్రజలుజాగ్రత్తలు పాటిస్తారు భానుడి భగభగ లకు జిల్లా ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు, కొద్ది రోజులుగా రాష్ట్రంలోనే ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎండలు వడ గాల్పులతీవ్రత అధికంగా ఉన్నట్టు స్పష్టమవుతుంది గురువారం దొర్నిపాడు మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్?గ్రత నమోదయింది రానున్న మూడు రోజులు కూడా ఉష్?గ్రతలు ఆందోళన కలిగించేలా ఉంటాయని వాతావరణ శాఖ తెలియజేస్తుంది

# ప్రశ్నించే గొంతును తప్పుడు కేసులతో నొక్కాలని చూస్తున్నారు !



మైదుకూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రశ్నించే గొంతును నొక్కేయాలని నాపై తప్పుడు కేసును బనాయించిన వారు ఎవరైనా సరే వారిపై న్యాయ పోరాటం చేస్తాను... నాపై ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజా సంక్షేమం కోసం మరింత బలంగా నిలబడతాను . తప్పు చేసే వారిని...అక్రమాలు చేసే వారిని నేను నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రశ్నిస్తూనే ఉంటాను.... ఈ ప్రజాస్వామ్యంలో బెదిరింపులు, అక్రమ కేసులు చివరికి ఓడిపోతాయని తెలుసుకోవాలి ! మైదుకూరులోని శ్రీ కోదండ రామాలయం గుడికి సంబంధించిన 50 సెంట్ల స్థలంలో 14 సెంట్ల స్థలాన్ని అమ్ముకోవడమే కాకుండా ఆ స్థలంలో బార్ నడిపిస్తున్నారు .ఇదే విషయాన్ని నేను అధికారులకి పిర్యాదు చేయడం నేను చేసిన తప్పా ! అంతే కాకుండా శ్రీ కోదండ రామాలయం గుడికి సంబంధించిన దక్షిణ బాగాన ఉన్న 9/308 రూమును అమ్ముకున్నారు...ఈ విషయాన్ని అధికారులకి పిర్యాదు చేయడంతో పాటు ప్రజలకి తెలియజేయడం నేను చేసిన తప్పా! మన మైదుకూరు శ్రీ కోదండ రాముల వారి గుడి ప్రతిష్టను కాపాడమని తెలియజేయడం నేను చేసిన తప్పా ! వీరు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను నిత్యం ప్రశ్నిస్తున్నానని నాపై మరియు నా అన్న పై తప్పుడు కేసు బనాయించారు .. ఇలాంటి ఎన్ని తప్పుడు కేసులు నాపై బనాయించిన భయపడే ప్రసక్తే లేదు... నాపై తప్పుడు కేసు పెట్టిన వారిని వీరితో ఈ తప్పుడు కేసు పెట్టించిన వారందరిని న్యాయస్థానం ముందు దోషులుగా నిలబెడతాను...

ఇట్లు
మీ చొక్కం ఆంజనేయులు

# దుద్యాల గ్రామంలో కంది పంట కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ





## జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్

కొత్తపల్లి పల్లె వెలుగు మండలంలోని దుద్యాల రైతు సేవా కేంద్రం పరిధిలో జరుగుతున్న మద్దతు ధరపై కంది పంట కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ విష? చరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు శుక్రవారం కంది పంట కొనుగోలుకు ఉండవలసిన నాణ్యత ప్రమాణాలు అనగా తేమ శాతం, చెడిపోయిన గింజలు,ఇతర పంటల గింజలు,పంట వ్యర్థాలు,నాశిరకం గింజలు,మొదలైన వాటి గురించి మార్కఫెడ్ డి ఎం హరినాథ్ రెడ్డి గారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయవలసిందిగా మార్కఫెడ్ సిబ్బందికి సూచించారు. గ్రామంలో మద్దతు ధర కొరకు ఇంకా రిజిస్టర్ చేసుకొని రైతులను త్వరగా రిజిస్టర్ చేయవలసిందిగా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సూచించారు.

**కందుల కొనుగోలు గడువు పొడిగింపు** నంద్యాల జిల్లా లో జనవరి 21 నుండి మార్కొఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర తో కందులు కొనుగోలు చేస్తున్నారు . మార్కెట్ ధర 6500 నుంచి 6800 ఉండడంతో ప్రభుత్వ ద ృష్టికి తీసుకోపోయి 7550 రూపాయలు మద్దతు ధర తో 28 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 6550 టనులు 4600 మంది రైతులు దగర నుండి కొనుగోలు చేయడం జరిగింది. ఈ నెల 22 కు కొనుగోలు ప్రక్రియ ముగిసింది. ఇంకా



ఆత్మకూరు నందికొట్కూరు డివిజన్ లో చాలా మంది రైతులు తమ పంట కోతలు జరుగుతూ ఉన్నాయని ఈ నెల అకరి వరకు ఉంటాయని రైతులు కోరగా ప్రస్తుత మార్కెట్ ధర ఇంకా తక్కువ ఉండటంతో జాయింట్ కలెక్టర్ శ్రీ విష? చరణ్ మే 30 వరకు కొనుగోలు గడువు పొడిగించి రైతుల సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచలకులు ఆంజనేయ , మార్కఫెడ్ జిల్లా మేనేజర్ హరినాథ్ రెడ్డి , మండల తహసీల్దార్ ఉమారాణి మండల అభివ ృద్ధి అధికారి మేరీ,మండల వ్యవసాయ అధికారి కే మహేష్ , ఎంపీపీ గ్రామ సర్పంచ్ , రైతు సేవా కేంద్రం సిబ్బంది,మార్కఫెడ్ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఇస్కాల గ్రామంలో

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి



పాములపాడు ఏప్రిల్ 25 పల్లె వెలుగు -: ఇస్కాల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించి త్రాగునీరు ఇవ్వాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల. నాగరాజు అధికారులకు పిలుపునిచ్చారు ఈ సందఠరేగా నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఇస్కాల గ్రామ దళిత వాడను సందర్శిస్తూ ఆయన మాట్లాడుతూ దాదాపుగా ఐదు నెలల నుండి ఇస్కాల గ్రామ ఎస్సీ కాలనీలో త్రాగునీటి కుళాయిల వెంట పైపులైన్ సరిగా లేక నలకలు, పురుగులు క్రిమి కీటకాలు రావడం వల్ల తాగేందుకు వీలు లేకుండా ఉన్నాయని కొత్త పైప్ లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు.ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు తెలియజేసిన ఇంతవరకు సమస్యను పరిష్కరించలేదని ఇప్పుడు కనీసం ఆ నీరు కూడా రాక నాలుగు రోజులుగా దళిత కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటీ సమస్య రాకూడదని జిల్లా అధికారులు చెబుతున్న కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించి త్రాగునీరు ఇచ్చే విధంగా చూడాలని లేదంటే ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య గారికి కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తానని ఆయన అన్నారు

# ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో త్వరితగతిన పనులు పూర్తి కావాలి

## కెపాసిటీ కి మించి ఎక్కించుకొని ప్రయాణం చేసే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**...ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో ప్రమాదాలను నివారించే పనులు త్వరితగతిన పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో ప్రమాదాల నివారణకు వీలుగా తీసుకుంటున్న చర్యల పై క సంబంధిత అధికారులను ఆరా తీశారు.. సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్, ఇతర రోడ్డు నిర్మాణపు పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు... రాళ్లదొడ్డి వద్ద రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి ఎస్హెచ్ ప్లాన్ కింద కోటి రూపాయలు మంజూరు అయ్యాయని, వాటికి టెండర్ లు పిలుస్తున్నామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.. రూ.40 లక్షలతో 4 పనులకు సంబంధించి ఏప్రిల్ లోపు పూర్తవుతాయని అనంతపురం ఎన్హెచ్ పిడి, కలెక్టర్ కి వివరించారు.. ఎన్హెచ్, కడప పరిధిలో 16 బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, రూ. 118 లక్షలతో పనులు చేపడుతున్నామని, 60 రోజులలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎన్హెచ్ పిడి, కడప కలెక్టర్ కి వివరించారు.. అదే విధంగా ఎన్ హెచ్ 340 సి లో చేపడుతున్న పనుల గురించి సంబంధిత అధికారులు కలెక్టర్ కి వివరించారు..ఈ పనులు అన్నీ త్వరితగతిన పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కొరకు భూసేకరణ చేసి ఇచ్చి నెల అవుతుందని, అప్రోచ్ రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు....పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించిన భూ సేకరణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.. బళ్ళారి చౌరస్తా వద్ద జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు..ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎంట్రన్స్, పార్కింగ్ ఏర్పాటు అంశాలపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. ఆక్సిడెంట్ లు జరిగిన వెంటనే సంబంధిత శాఖల అధికారులు ఆ ప్రదేశానికి



వెళ్లి ప్రమాదాలకు కారణాలు తెలుసుకోవాలని, రోడ్లు బాగోలేకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో ఎలాంటి జాప్యము చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆటోల్లో, సొంత వాహనాలలో కెపాసిటీ కి మించి ఎక్కించుకొని ప్రయాణం చేసే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిటిసి ను ఆదేశించారు.. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర వాదుల దాడికి నిరసనగా న్యాయవాదుల ర్యాలీ

**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 25 పల్లె వెలుగు దినపత్రిక ప్రతినిధి** ఉగ్రవాదులు దాడికి నిరసనగా అనంతపురం పట్టణంలోని న్యాయవాదులు నిరసన ర్యాలీని చేపట్టారు. నగరంలోని క్లాక్ టవర్ వద్దకు తరలివచ్చి నిరసన తెలిపారు. కాశ్మీర్లోని పహాల్గం ఉగ్రవాదులు ఉన్మాద చర్యలను ఖండించారు.




భారత్ జోలికి వస్తే పాకిస్తాన్ కు జీవితం లేకుండా భారత్ చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల తలలను నరికి ప్రతీకారం తీర్చుకోవాలి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 25.పల్లె వెలుగు):** ఉగ్రవాదులను పోషిస్తున్న పాకిస్తాన్ విషసర్పాన్ని మట్టు పెట్టాలి నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్ర కారుడు చింతలపల్లె కోటేష్ జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ లో ఉగ్రవాదుల తూటలకు 26 మంది భారతీయులు మరణించారు. ఈ దారుణ ఘటన చూసి దేశమంతా కన్నీరు పెట్టింది. ఉగ్రవాదులకు నరకం చూపించాలని ప్రతి భారతీయుడు



కోరుకుంటున్నాడు. ఈ దాడికి పాల్పడిన ముస్కరులను వెంటాడి, వెతికి పట్టుకొని చిత్రహింసలు పెట్టి, వారి తలలను నరికి మన భరత మాతకు హారంగా ఇవ్వాలి. అప్పుడే మన భరతమాత సంతోష పడేది.చనిపోయిన మన భారతీయుల ఆత్మకు శాంతి కలిగేది. వాళ్ళ కుటుంబానికి కావాలసింది కూడా అదే.




ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్న పాకిస్తాన్ విష సర్పాన్ని మట్టు పెట్టాలి. ప్రపంచపటంలో పాకిస్తాన్ లేకుండా చేయాలి. ఈ చిత్రం లో 26 మంది భారతీయులను చంపిన ఉగ్రవాదుల తలలను నరికి భరతమాతకు సెల్యూట్ చేసి చూపిస్తున్న భారత్ జవాన్, భరత మాత ఆనందంగా వీర జవాన్ కు ఆశీస్సులు అందజేసినట్లు, పాకిస్తాన్ ను విష సర్పాగా పోలుస్తూ భారత్ ఆర్మీ వారు కాలితో తన్నుతూ బులెట్ల వర్షం కూరపిస్తున్నట్లు, మన భారత జెండా ఎగరేస్తూన్నట్లు, యుద్దానికి రెడి అయినట్లు, యుద్ధ విమానం ఇలా చిత్రంలో చూపించారు.

# నంద్యాలకు వన్నెతెచ్చిన విద్యార్థులకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అభినందన



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 25. పల్లె వెలుగు):** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల అకాడమీ విద్యా సంస్థలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. 2025 పదవ తరగతి ఫలితాలలో షేక్. ఇష్రత్ 599/600 మార్కులు సాధించి ఆంధ్ర రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నంద్యాల జిల్లాకే పేరు తెచ్చిన విద్యార్థినిని ఆమె తల్లిదండ్రులను మరియు బాల అకాడమీ విద్యాసంస్థలు 592/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన షేక్. అఫియాను,ఆమె తల్లిదండ్రులను,588/600 ద్వితీయ స్థానం లో నిలిచిన మధునాని ని, వీరితో పాటుగా 100% ఉత్తీర?త సాధించినందుకు గాను బాల అకాడమీ విద్యార్థులను వారి తల్లిదండ్రుల ను వేదిక మీద కు ఆహ్వానించి నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎం.డి ఫిరోజ్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్.ప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంజెఎఫ్. లయన్. ఎం.జి.వి.రవీంద్రనాథ్ ( జిల్లా ప్రెసిడెంట్ ఏపిపి ఎస్ఏ) బాల అకాడమీ వ్యవస్థాపకులు ఎం. సి కొండయ్య , ఆయన సతీమణి ప్రభావతమ్మ గారు, ప్రిన్సిపల్ మాధవీలత మేడం గారు, దండె.దస్తగిరి రీజినల్ ప్రెసిడెంట్ ఏపి.పి.ఎస్.ఏ) పడకండ్ల. సుబ్రహ్మణ్యం గారు, ఎన్.ఎస్.ఎండి. ఆరిఫ్, పల్లె. వెంకట సుబ్బయ్య ఈ సభలో పాల్గొని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పదవ తరగతిలో రికార్డు మార్కులతో చరిత్ర స ృష్టించిన విద్యార్థిని రాష్ట్రంలో నంద్యాల జిల్లాకు మంచి పేరు సంపాదించారని ఈరోజుల్లో ఆడపిల్లలే అత్యధిక మార్కులతో విజేతలుగా నిలుస్తున్నారని వారిని మరింత ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని , ధనంతో సాధించలేనివి ఎన్నో చదువుతో సాధించవచ్చు అని, చదువు మనకు జీవితాంతం అన్ని సమయాల్లోనూ ఏ ప్రదేశంలోనైనా మనకు ధైర్యాన్ని ఇస్తుందని అలాగే ఆయన బాల్య విద్యాభ్యాసం బాల అకాడమీ పాఠశాలలో పూర్తిచేసారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయానికి కారణం పాఠశాల యాజమాన్యం పాటించిన ప్రణాళిక మరియు ఎక్కువ మొత్తంలో పరీక్షలు నిర్వహించడం ప్రతి విద్యార్థి పై కనబరిచిన శ్రద్ధ ఉపాధ్యాయులు చూపించిన అంకితభావం వారికి ఎంతో ఎంతో మేలు ను చేకూర్చాయని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ బాల అకాడమీ పాఠశాల నంద్యాలలోనే 50 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి



అందిస్తూ ఎదుగులేని విద్యాసంస్థగా నిలిచిందని సామాన్య ప్రతిభ కలిగిన విద్యార్థులను కూడా ఊహించని విధంగా ఎక్కువ మార్కులు వచ్చేలాగా క ృషి చేస్తున్నారని ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సభలో ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం పాఠశాల అవలంబించిన ప్రత్యేక ప్రణాళిక, విద్యార్థుల స్థాయిని నిర?యించి వారికి అనుగుణంగా పాఠాలు నేర్పించి పరీక్షలు పెట్టడం ఇవన్నీ కూడా మా ఘనవిజయానికి కారణమని, ఇందుకు యాజమాన్యానికి పూర్తిగా సహాయం అందించిన ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరం లో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్న ఎంజెఫ్.లయన్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ని ఏపిపిఎస్ఏ సభ్యులు మరియు పాఠశాల అధ్యాపక బ ృందం ఘనంగా సన్మానిం చడం జరిగింది.

# గూడూరు జాతరలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన మౌర్య హాస్పిటల్

**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 25వ తారీకు** శ్రీ తిమ్మ గురుడు స్వామి జాతర సందర్భంగా గూడూరు పట్టణంలో శ్రీ తిమ్మాగురుడు దేవాలయం పక్కన ఉచిత మెడికల్ క్యాంపును మౌర్య హాస్పిటల్ యాజమాన్యం



నిర్వహించారు. శుక్రవారం నాడు స్థానిక శ్రీ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో, మౌర్య హాస్పిటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంపును డాక్టర్ ఎం రాజేష్ కుమార్, డాక్టర్ వసీమ్ హసన్ రాజశేఖ్,, డాక్టర్ రఘు ప్రవీణ్, డాక్టర్ వి.సౌజన్య, డాక్టర్ మదన్ మోహన్ రావు, డాక్టర్ పి.సోనీ, డాక్టర్.మమత లు మెడికల్ క్యాంపు నిర్వహించి జాతరకు వచ్చే ప్రజలకు ఉచితంగా బిపి షుగరు రక్త పరీక్షలు చేసి వారికి ఉచితంగా మెడిసిన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణం వాల్మీకి సంఘం అధ్యక్షులు పుట్టపాశం రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ కుంచన్న గారి గిడ్డయ్య, సెక్రెటరీ కొండమీది కేశవ్, జాయింట్ సెక్రెటరీ పోలకల్ వెంకటేశ్వర్లు, కోశాధికారి కురుకుంది విజయ్, కార్యదర్శి మూలగేరి మద్దిలేటి లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలు ముజఫర్ నగర్ లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

## అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు.
## అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి.
## చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండండి.

**కర్నూలు పల్లె వెలుగు...** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక ద ృష్టి సారించారు.అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్బంగా శుక్రవారం కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ , ఆర్ముడు పోలీసులు బ ృందాలుగా ఏర్పడి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళను మొదలగు వారి ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా ఉంచారు.ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 19 బైక్లు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ముజఫర్ నగర్ ప్రజలతో కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ సమావేశం నిర్వహించారు.నేరాల అదుపునకు ప్రజల సహకారం అందించాలన్నారు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్ల పై పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ



కార్డన్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీలలో కర్నూల్ పట్టణ సిఐలు మదు సుధన్ గౌడ్ , మన్సురుద్దీన్, శ్రీధర్ , నాగశేఖర్ మరియు ఎస్ఐలు, 15 మంది స్పెషల్ పార్టీ బ ృందాలు, డ్రోన్ కెమెరా మరియు హొంగార్డులు మొత్తం 100 మంది పోలీసులతో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

# పత్తి విత్తన దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి.

**సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 25వ తారీకు** సి.బెళగల్ మండలంలో ని పత్తి విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మండలంలోని ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ, కిసాన్ మాల్ మరియు మన గ్రోమోర్ సెంటర్ల నందు పత్తి



విత్తనాలను పరిశీలించారు. ఈ దుకాణాల యందు పరీక్షా నిమిత్తం పత్తి నమూనాలను శాంపుల్స్ తీసి విశాఖపట్నం మరియు తిరుపతి ల్యాబ్ నకు పంపు నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడును అని వ్యవసాయ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఒక పత్తి విత్తనం ప్యాకెట్ 475 గ్రాములు మరియు ఒక పత్తి విత్తన ప్యాకెట్ ధర 901/- రూపాయలు అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా రైతులకు రసీదు ఇవ్వాలని తెలిపారు. రైతులు కూడా పంట పూర్తి అయేంతవరకు ఆ పత్తి విత్తన ప్యాకెట్లను మరియు రసీదును భద్రపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా గాని లూజు పత్తి విత్తనాలు అమ్మిన వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతి మెడికల్ కాలేజ్ లో విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ జరపాలి

## కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి పీ డీ ఎస్ యూ

**కర్నూలు పల్లె వెలుగు** మెడికల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ధనమే ధ్యేయంగా నడుపుతున్న విశ్వ భారతి మెడికల్ కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలపై విచారణ జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా అధ్యక్షుడు అఖండ డిమాండ్ చేశారు.

కర్నూల్ పట్టణంలో గోకారి భవన్ నందు మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెంచికలపాడు లో ఉన్నటువంటి విశ్వభారతి మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న హన్సిక అమ్మాయి బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యయత్నం చేసుకున్నారు. ప్రస్తుతం అమ్మాయి ఐసీలు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ చికిత్స పొందుతుందని అన్నారు. ఆత్మహత్య ప్రయత్నానికి ఫీజుల పేరుతో, పరీక్షల విషయంపై మానసిక ఒత్తిడికి గురి చేయడం కారణంగానే ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందనే అన్నారు. విశ్వభారతి మెడికల్ కాలేజ్ యాజమాన్యం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని బయటకు పోనివ్వకుండా విద్యార్థినీయులను భయభ్రాంతులకు గురదు చేస్తున్నారని అన్నారు. కావున అధికారులు స్పందించి విచారణ జరిపి తక్షణమే విశ్వ భారతి మెడికల్ కళాశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, నగర అధ్యక్షుడు దామోదర్, నాయకులు సాయి, రమేష్, విజయ్, ఉసేని మొదలైన వారు పాల్గొన్నారు.



# ఉగ్రవాదం నిర్మూలించాలి:సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్

**బద్వేల్ ఏప్రిల్ 25 పల్లె వెలుగు** : జమ్మూ కశ్మీర్ లో భారత పర్యాటకుల పై ఉగ్రవాదుల పాశవిక దాడిని ఖండిస్తూ బద్వేల్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ మంగళవారం జమ్మూ కశ్మీర్ ప్రాంతంలోని పహాల్గం లో మన భారతదేశ పర్యాటకుల పై ఉగ్రవాదులు తుపాకీ తూటాలు వర్షం కురిపించి దాడి చేసి నరమెదాన్ని స ృష్టించారని ఈ ముస్కర్లకు దీటుగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉగ్రవాదాన్ని నిర్మూలించే దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల కుటుంబీకులకు తగిన నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జమ్మూ కశ్మీర్ ఇటీవల ఆర్థిక అభివ ృద్ధి దిశగా పయనిస్తూ అభివ ృద్ధి చెందుతున్న ఈ దశ లో అక్కసుతో ఉగ్రవాదులు కుట్రపూరితంగా దాడులు చేస్తూ నరమేధం స ృష్టించారని ప్రభుత్వం నిఘా వర్గాల ద్వారా వెంటనే ఉగ్రవాదులను గుర్తించి ఉరి శిక్ష విధించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పి. బాలు. నాగ సుబ్బయ్య. వెంకటేష్. పొంగూరు నాగరాజు. పడిగే వెంకటరమణ. రామసుబ్బారెడ్డి. చేజర్ల రవి. తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

## యన్.చిన్నరాముడు,

**కర్నూలు పల్లె వెలుగు**.....స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక నూతన కౌన్సిల్ హాల్లో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నగరపాలక, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు.



సమావేశంలో 19౦ అంశాలపై పాలకవర్గ సభ్యులు చర్చించి నిర?యం తీసుకోనున్నారు. కావున ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పై కార్యక్రమాన్ని కవరేజ్ చేయగలరని మనవి...

# మలేరియా అంతం మనతోనే వైద్యాధికారి జీ.జే. నరసింహ,

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 25 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నరసింహ, ఆరోగ్య విస్తరణ అధికారి వి. దస్తగిరి రెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్ వై. శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మలేరియా అంతం మనతోనే కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి నుండి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు.డ్రై డే ఫ్రైడే" అంటే ప్రతి శుక్రవారం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించడం మరియు నీటిని శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు వ్యాపకుండా చూడటం లక్ష్యంగా ఉంటుంది మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనా కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం కూలర్లు, ఫ్రిడ్జ్, ట్యాంకులు వంటి వాటిలో నీరు నిల్వ ఉంచవద్దు.ఇంట్లో ఎక్కడ నీరు నిండితే అక్కడ మట్టితో నింపండి. ఆ నీటిలో కిరోసిన్ పిచికారీ చేయండి. దీని వల్ల దోమలు పుట్టవు.మీ శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించండి.అధిక జ్వరం , వణుకు వస్తుంటే వెంటనే వైద్యుడిని సంప్రదిం చండి.ఎప్పుడూ దోమతెరను ఉపయోగించాలి.ఇంటి చుట్టూ పురుగుల మందులు పిచికారీ చేయాలి. రోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం, క్రమం తప్పకుండా స్నానం చేయాలి.మీ ఇళ్లు, కార్యాలయాల్లోని గదులను ఎయిర్ కండిషన్‌లో ఉంచండి.మీరు ఆరుబయట లేదా ఎక్కడైనా బహిరంగంగా నిద్రిస్తున్నట్లయితే, పడుకునేటప్పుడు దోమతెరను ఉపయోగించండి.ఇంటి చుట్టూ నీరు పేరుకుపోకుండా, ఇంటి చుట్టూ పేరుకుపోయిన నీటిని తొలగించాలి.నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ప్రయాణించడం లేదా బస చేయడం మానుకోండి.పరివాహక ప్రాంతాల్లో మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి .జె .నరసింహ మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య విస్తరణ అధికారి వి దస్తగిరి రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శివ శివచంద్రారెడ్డి, సూపర్వైజర్ కేవీఎస్ శాంతి, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ సచివాలయం %ూచీవీం% మరియు ఆశలు అందరు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిగా మానవహారం

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 25. పల్లె వెలుగు ):**నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్ లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేనుశారం మూడవరోజు కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రవాద దాడిలో హత్యకు గురైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిగా నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడతల సుధాకర్, సుధా మోహన్ రెడ్డి, రాష్ట్ర రామ్ చరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతికి జనసేన అధినేత మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించాడని, మొదటిరోజు జనసేన పార్టీ జెండా అవనతం చేసి, శాంతి ర్యాలీలో పాల్గొన్నామని, రెండవ రోజు మౌన దీక్ష చేశామని, మూడవ రోజైన నేడు స్థానిక నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో జనసేన నాయకుల, కార్యకర్తల సమక్షంలో మానవహారం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉగ్రవాదుల చర్య పిరికి పందల చర్య అంటూ విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా సంఘ జయంతి , జనసేన నాయకులు రెడ్ రోజు కృష?, శ్రావణ్, సురేష్, సాయి, ఠాగూర్, శంకర్ ,జనార్ధన్ ,తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఏపీఆర్జేసీ పరీక్షలు

**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 25** ఆరో తరగతి ప్రవేశానికి ఏపీఆర్జేసీ పరీక్షలు శుక్రవారం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. అనంతపురం జిల్లాలో వ్యాప్తంగా మారు 2000కి మంది పైగా విద్యార్థులు హాజరయ్యారు. నగరంలో సుమారు 10 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్ష పూర్తయింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎండ లో ఇబ్బందులు పడ్డారు




# భక్తి హృదయాన్ని పవిత్రంగా మార్చుతుంది



**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**-ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**నందికొట్కూరు. ఏప్రిల్ 25. (పల్లె వెలుగు:**భగవత్కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల ఉన్మాద మారణ కాండను ఖండించిన నంద్యాల ఐఎంఏ

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 25. పల్లె వెలుగు** :జమ్మూ కాశ్మీర్ పేహల్గాం లో ఉన్మాద ఉగ్రవాదులు సాధారణ యాత్రికులపై చేసిన మారణకాండను నంద్యాల ఐఎంఏ తీవ్రంగా ఖండిస్తోంది.ఈ ఉన్మాద చర్యకు పాల్పడిన వారిని కఠినాతి కఠినంగా మరొకరు ఇటువంటి చర్యలకు పాల్పడాలంటే భయపడే స్థాయిలో శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే ఉగ్రవాదులను ఉక్కు పాదంతో అణిచివేసి ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అంతం చేయాలని కోరారు.హిందూ,ముస్లిం ప్రజల మధ్య ప్రతీకార భావాలను రేకెత్తించడం, దేశంలో అల్లర్లకు దారి తీసేలా చేయడం,తద్వారా భారత దేశంలో అనిశ్చిత స్థితి, అల్లకల్లోలం,మత విద్వేషాలు సృష్టించి అంతర్జాతీయంగా దేశాన్ని బలహీన పడేలా చేయాలని హేయమైన ఉన్మాద చర్యలకు ఉగ్రవాదులు పాల్పడ్డరన్నారు. ఉగ్రవాదుల దుష్ట పన్నాగాలు ఫలించ కుండా అన్ని మతాల ప్రజలు సంయమనంతో దేశ సమగ్రతను కాపాడడంలో భాగం కావాలి. మతసామరస్యం,జాతీయ సమైక్యత మనందరి ఆదర్శ నినాదం కావాలి.డాక్టర్ గుర్రాల రవికృష?, రాష్ట్ర మాజీ అధ్యక్షులు.డాక్టర్ మధుసూదనరావునంద్యాల ఐఎంఏ అధ్యక్షులు.డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు.డాక్టర్ సహదేవుడు, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు.డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి. రాష్ట్ర ఐఎంఏ వర్కింగ్ కమిటీ సభ్యులు: డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ వినోద్, డాక్టర్ హరిత.



# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి

**- డివైఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు**

**విజయవాడ పల్లె వెలుగు ఏప్రిల్ 25** నిరుద్యోగులు ఐక్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో అనేక లోపాలు ఉన్నాయని వాటిని తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో నిరుద్యోగులు తరుపున ఆందోళనను ఉధృతం చేస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర జి. రామన్న హెచ్చరించారు. శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విజయవాడలోని ధర్నాచౌక్ దగ్గర డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము అధ్యక్షతన డీఎస్సీ అభ్యర్థులతో కలిసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిలను డీఎస్సీకి అనర్హులు చేసే నిబంధనలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీలో 45,50 శాతం ఉండాలి అనే నిబంధనను తొలగించి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సైతం 40% శాతానికి అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు. సిలబస్ విస్తృతి రీత్యా అభ్యర్థులకు ప్రిపరేషన్ కు 90 రోజులు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 55 పుస్తకాలు రివిజన్ చేసుకోడానికి కూడా ప్రభుత్వం ఇచ్చిన సమయం సరిపోవడం లేదన్నారు. డీఎస్సీ పరీక్షలు సందర్భంగానే ఎపీపీపీఎస్సి డీయల్, జెయల్ తదితర పరీక్షలు ఉన్నందున అభ్యర్థులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఒకే జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్మలైజెషన్ వల్ల అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడాతారని తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి 47కు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగంతో మగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు అనాలోచితం విధానాలు వల్ల ఎక్కువ మందిని డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీకి అప్లై చేసుకోడానికి ఇచ్చిన వెబ్ సైట్స్, టోల్ ఫ్రీ నెంబర్లు ఎమి పని చేయడం లేదన్నారు. అనేక మందికి ఎడిట్ ఆప్షన్, సబ్జెక్టు చూపించడం లేదని అన్నారు. తక్షణమే పై సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి. కృష?, సెంట్రల్ సిటీ అధ్యక్షులు శివ, అభ్యర్థులు పాల్గొన్నారు.




## గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం




**గూడూరుపల్లె వెలుగు ఏప్రిల్ 25వ తారీకు** గూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ.మలేరియా జ్వరం ఆడ అనాఫీలస్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుంది,ఇది మంచి నీటిలో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాపింపజేస్తుంది. ఇందులో రెండు రకాలుంటాయి, మొదటిది వైవాక్స్ మలేరియా,రెండోది పాల్సిఫారమ్ ఇది అత్యంత ప్రమాదకరం,దీని బారిన పడినవారు.చలిజ్వరము,తలనొప్పి,ఒళ్ళునొప్పులు,తీవ్రంగా.వణకడము,కండరాల.బలహీనత, ఛాతిలో నొప్పిగా ఉండడము,దగ్గు,చెమటలు పట్టడము,వాంతులు విరేచనాలు,నీరసంగా ఉండడము,ఆయాసం లాంటివి రావడము లాంటి లక్షణాలతో బాధపడుతారని,గర్భిణీల్లో,చిన్న పిల్లలు ఈ వ్యాధి తీవ్రతకు ఎక్కువగా గురవుతారు అని తెలిపారు.ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసువాలని, పరిసరాల పరిశుభ్రతపాటించాలని,దోమతెరలువాడుకొనుటద్వారా మలేరియా,డేంగి,చికున్ గున్యా, మెదడువాపు,బోదకాలు, జీకా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీయ డాక్టర్ ప్రత్యూష సూపర్వైజర్ కృషా?రెడ్డి హెచ్ఈ రామకృష? ఎంపిహెచ్ ఈ ఓ రాఘవయ్య ఎంపిహెచ్ఎస్ శాంత కుమారి సిహెచ్ఓ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

## మస్టర్లలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలి

### ఏపీవో విమలమ్మ

**కొత్తపలి పల్లె వెలుగు** ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలకు వేసే ఆన్లైన్, మ్యాన్యువల్ మస్టర్లు వేయడంలో మేటిలు తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఏపీఓ విమలమ్మ సూచించారు. శుక్రవారం మండలంలో జి.వీరాపురం గ్రామ సమీపంలో ఉపాధి కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనికి వచ్చిన వారికి మాత్రమే మస్టరు వేయాలని సూచించారు. పనికి రాని వారి పేర్లపై మస్టర్లు వేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెక్నికల్ అసిస్టెంట్లు కూడా వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి ఎప్పటికప్పుడు పనులను పరిశీలించి తప్పులకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని అన్నారు. ఆమె వెంట టెక్నికల్ అసిస్టెంట్ మజార్ ఉన్నారు.



## విహెచ్పి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 25** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నందవరం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండి బంద్ చేపట్టారు.. సాయంత్రం 6 గంటలకు స్థానిక బీసీ కాలనీ నుండి బస్టాండ్ వరకు శాంతి యుత ర్యాలీతో కొవ్వొత్తులు వెలిగించి నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పర్యటన ప్రాంతమైన పెహల్ గావ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అతి దారుణంగా ఐడి కార్డులను పరిశీలించి హిందువులని గుర్తించి 27 మంది అమాయక హిందువులను చంపడం హేయ చర్య అన్నారు. సొంత దేశంలోనే హిందువులకు రక్షణ లేకుండా పోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు హిందువులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు



# ఉగ్రదాడి ని ఖండిస్తూ మౌన ప్రదర్శన,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 25** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు మస్జీద్ -ఏ -హాఫిజ్ (మార్కజ్)కమిటీ ఆధ్వర్యంలో,మౌనవ్రతం తెలియచేసి, ఉగ్ర ముష్కరణ వెంటనే శిక్షించాలని,ముస్లింలు, హిందువులు బాయ్ బాయ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యూసుఫ్ మౌలానా ఇమ్రాన్ మౌలానా సయ్యద్ చాంద్ కే ,ఎండి ఫారుక్ ,అల్తాఫ్ , మెకానిక్ బాషా తదితరులు పాల్గొన్నారు




## సంగమేశ్వరుడిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్

**కొత్తపల్లి పల్లె వెలుగు** పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరాలయాన్ని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విషు?చరణ్ ఆయన తల్లిదండ్రులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆలయ సాంప్రదాయానుసారం పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గరాలేయంలోని వేపధారు శివలింగానికి ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం జేసీ విషు?చరణ్ సంగమేశ్వర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పురోహితులు ఆలయ చరిత్రను ఆయనకు వివరించారు.



## లైసెన్స్ సరైన ధృవపత్రాలు లేకుండా వాహనం నడపకూడదు

### ఎస్సై ఆర్ జయ శేఖర్

**కొత్తపల్లి- పల్లె వెలుగు** లైసెన్స్, సరైన ధృవపత్రాలు లేకుండా, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనదారులు వాహనాలు నడకూడదని ఎస్ఐ ఆర్ జయశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రం సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో బైకులపై వెలుతున్న యువకులకు, వాహనదారులకు హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం చట్టరిత్య నేరమన్నారు. అదేవిధంగా ఇతర వాహన దారులు లైసెన్స్, ధృవపత్రాలు లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలా ప్రభుత్వ నిబందనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న 15 మంది వాహనదారులకు రూ.2800 జరిమాన విధించామన్నారు.



# భక్తి హృదయాన్ని పవిత్రంగా మార్చుతుంది

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

నందికొట్కూరు ఏప్రిల్ 25 ( పల్లె వెలుగు )భగవత్కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# ప్రకృతి వైపరీత్యాల ఎదుర్కొనేందుకు సంసిద్ధత ప్రణాళిక సిద్ధం చేయాలి



ఏలూరుచీఫ్ బ్యూరో, ఏప్రిల్, 25: పల్లె వెలుగు
రానున్న వర్షాకాలంలో సంభవించే ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా సంబంధిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో రానున్న వర్షాకాలంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల సమయంలో తూఫాన్, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గోదావరి తీర ప్రాంతంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిధిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జి లు, కల్వర్టులు, కాజ్ వే లను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలన్నారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నదులు, కాల్వలు, చెరువులు గట్లను పరిశీలించి బలహీనం చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలిపోయిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తుఫాన్లు, వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తుగానే సంసిద్ధత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

లివేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకూడదు: వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కలిగించాలి- కలెక్టర్ వేసవిలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కాల్వలు కట్టే లోగా జిల్లాలోని మంచినీటి చెరువులన్నింటిని నింపుకోవాలన్నారు.

శివారు ప్రాంతాలకు సైతం నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మత్తులకు గురైన బోర్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, త్రాగునీటి సమస్య తీవ్రత ఎక్కువ ఉన్న ప్రాంతాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా రక్షిత త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి పైపులైన్లు, డ్రైనేజి పైప్ లైన్లు కలవకుండా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో త్రాగునీటి నమూనాలు సేకరించి పరీక్షించాలని, కలుషిత నీరు సరఫరా జరిగే ప్రాంతాలలో అందుకు కారణాలు తెలుసుకుని వాటిని నివారించి ప్రజలకు రక్షిత నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అదేవిధంగా ప్రస్తుత వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలని వైద్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డి ఆర్ డిఏ పీడీ కె. విజయరాజు, డిఎంహెచ్ఓ డా. మాలిని, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డిపిఓ కె. అనురాధ,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భాను ప్రతాప్, ఉప రవాణా కమీషనర్ కరీం , ప్రభృతులు పాల్గొన్నారు.

# మా సాగు భూముల కు పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు ఏబీయం పాలెం దళిత రైతుల వినతి.

## గత రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు పట్టాలిస్తే.. నిజమైన సాగుదారులకు పట్టాలు ఇవ్వరా..? మద్ది గట్ల పాలిమేర దళిత రైతుల సాగు భూములపై హక్కులు కల్పించండి : ఏబీయం పాలెం రైతులు.

నందికొట్కూరు ఏప్రిల్25( పల్లె వెలుగు నందికొట్కూర్ పట్టణ సమీపంలోనే మద్దిగట్ల పొలిమేర లో ప్రభుత్వం భూమిని తమ తాత ముత్తాతల పూర్వీకుల కాలం నుంచి నేటి వరకు సాగు చేసుకుంటూ అనుభవంలో ఉన్న నేటికి వాటిపై సర్వహక్కులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఇంకెన్నిళ్లు మాకు ఇన్ని కష్టాలు అంటూ మా స్వాధీన సాగులో ఉన్న భూములపై సర్వహక్కులు కల్పించండి అని శుక్రవారం పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు తమ ఆవేదనను ఏబీయం పాలెం మద్దిగట్ల పొలిమేర రైతులు అర్జీల రూపంలో ఆవేదన వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు ఏబీయం రైతులు తమ పొలాల గురించి తమ పడుతున్న కష్టాలను వివరిస్తూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నేటి నందికొట్కూరు నియోజకవర్గం లోని గత ప్రజాప్రతినిధుల వల్ల మాకు న్యాయం జరగలేదని మా భూమి పై హక్కు లేక స్వేఛగా అనుభవించుకునే స్వాతంత్రం లేదని వారు వాపోయారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన కూడా దళిత ప్రజా ప్రతినిధులు పాలకులైన దళిత ప్రజలమైన మేము కనీసం సాగు చేసుకునే భూములపై మా భూమికి హక్కులు పొందెందుకు, పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను అడుక్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మీరు మా పై దయవుంచి సమస్యను పరిష్కారం చేయాలని, మీరు చొరవ చూపుతే మా కుటుంబాలలో వెలుగులు కలుగుతాయని, తమ భూములపై హక్కులు పొందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం భూముల పై విచారణ చేపట్టి నిజమైన సాగు చేసుకుంటూ అనుభవంలో ఉన్న రైతులు ఎవరున్నారో గుర్తించి, వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం

అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 25: స్థానిక మండల కేంద్రంలోని మరియు హేమావతి పి హెచ్ సీ ల నందు వైద్యాధికారి డాక్టర్ మనోహర్ నాయక్ మరియు డాక్టర్ జయ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం సిబ్బందిచే - ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జయ కుమార్ మరియు మనోహర్ నాయక్ మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే అనే థీమ్ తో ప్రజలకు ఈ సంవత్సరము మలేరియా నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరము ఏప్రిల్ 25 వ తారీఖున జరుగుకొనుటకు ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిందని తెలిపారు. మలేరియా వ్యాధి ఇన్ఫెక్టెడ్ ఆడ అనాఫిలిస్ దోమ కాటు వలన వస్తుంది అని తెలిపారు. అనాఫిలిస్ దోమ దోమ జీవితచక్రంలో ముఖ్యంగా గుడ్డు లార్వా ప్యూప దోమ అనే నాలుగు దశలు ఉంటాయని మొదటి మూడు జల రాలని తెలిపారు. నీటి నిలువలలో గుడ్డు లార్వా ప్యూపాదశలు ఏడు నుండి 14 రోజులు ఉంటుందని ఒక దోమ సుమారు 100 నుండి 200 గుడ్లు ఒక్కోసారి పెడుతుందని తెలిపారు. ఇది జీవిత కాలంలో మూడు సార్లు గుడ్లు పెడుతుందని అంటే ఒక దోమ జీవిత కాలంలో 300 నుండి 600 గుడ్లు పెడుతుందని తెలిపారు. క్రిమి సంహారక మందులతో గుడ్డు లార్వా ప్యూపా దశల నుండి దోమ దశకు చేరకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఎం పి హెచ్ ఈ ఓ ఏ రెడ్డప్ప మాట్లాడుతూ దోమ కాటు వల్ల వచ్చే వివిధ రకాల వ్యాధుల్లో ప్రధానమైనది ప్రమాదకరమైంది మలేరియా వ్యాధి అని తెలిపారు. దోమ ప్రత్యుత్పత్తి కొరకు ఆహారం కొరకు మనిషి రక్తంను పీల్చుకొని స్పోరోజాయిడ్లను వదులుతుందని అవి ఎర్ర రక్త కణాలలో వృద్ధి చెంది పది రోజుల్లో చలి వణుకుతో కూడిన జ్వరము తలనొప్పి వొళ్ళు నొప్పులు వాంతులు కనిపిస్తాయని తెలిపారు. మలేరియా వ్యాధికి చికిత్స ఉంది అని చికిత్స క్రమం తప్పకుండా నిర్దేశించిన మోతాదు వయసును బట్టి తీసుకుంటే నయం చేయవచ్చు అని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గాని ఆరోగ్య కేంద్రం సిబ్బందిచే గాని ఉచితంగా రక్త పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స తీసుకోవాలని తెలిపారు. తదనంతరము ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించారు. సూపర్వైజర్ ఉమాపతి, రాజశేఖర్ లు, ఎల్ టి స్వాతి మరియు ఆరోగ్యకేంద్ర సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ... సిపిఐ(యమ్ - యల్) లిబరేషన్ రాస్తారోకో




జూపాడుబంగ్లా ఏప్రిల్ 25 పల్లె వెలుగు ) ఏప్రిల్ 22 న బైసరాన్, పహల్గాంలో నిరాయుధ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని సిపిఐ(యమ్- యల్) లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ దాడిలో అనేక మంది మరణించారు. చాలా మంది గాయపడ్డారు. బాధితులకు పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజెస్తు బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తు జూపాడు బంగ్లా అంబేద్కర్ సర్కిల్ నందు రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జమ్మూ-కాశ్మీర్లో జాతీయ భద్రత గురించి వారి గొప్పలు ఈ దాడితో పటాపంచలయ్యాయి. ఈ ప్రాంతంలో నివాసితులైన వలస కార్మికులపైన, ఇప్పుడు పర్యాటకులపైనా దాడులు జరగడం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చనిపోయింది హిందువులు కాదని భారతీయులని చంపిన వారు ముస్లింలు కాదని పాకిస్తానే ఉగ్రవాదులని దేశ ప్రజలు గమనించాలని. ఈ విషాదకర ఘటనను జాతి ఉన్మాదాన్ని, మతవిద్వేషాన్ని రెచ్చగొట్టడానికి వాడుకోవాలనే ప్రయత్నాలను ఖచ్చితంగా ఖండించాలని ఇటువంటి సంక్లిష్ట సమయంలో, దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరసింహులు,టైలర్ నాగన్న, సోమప్ప,సయ్యద్ బాషా,మత్తయ్య,అబ్దుల్ రహిమాన్, వెంకటశివుడు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



మహానంది ఏప్రిల్ 25 పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో కొలువైన నందీశ్వరునికి వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం నిర్వహించారు.శుక్రవారం చైత్ర బహుళ త్రయోదశి మహాప్రదోషం సందర్భంగా ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు,అర్చకులు నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకార్చనలు,హారతి పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



మహానంది ఏప్రిల్ 25 పల్లె వెలుగు - మహానంది పుణ్యక్షేత్రంలో శుక్రవారం సందర్భంగా వైభవంగా పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను వేదపండితులు,అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఆశీనులు గావించారు.అనంతరం ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు అప్పగింత

మహానంది, ఏప్రిల్ 25 (పల్లె వెలుగు ):- మహానంది పుణ్యక్షేత్రానికి కరా?టక రాష్ట్రానికి చెందిన రాజేశ్వరి అనే భక్తురాలు స్వామి అమ్మవార్ల దైవదర్శనార్థమై వచ్చారు.శుక్రవారం కోనేరులో స్నానం ఆచరిస్తుండగా బంగారు తాళిబొట్టు గొలుసును పోగొట్టుకున్నారు. బయటికి వచ్చి గుర్తించగా బంగారు గొలుసు కనిపించకపోవడంతో, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఆయన స్పందించి స్థానిక గిరిజన యువకులతో వెతికించి,దొరికిన బంగారు తాళిబొట్టు గొలుసును బాధిత మహిళకి అందజేశారు.మరియు శుక్రవారం సాయంత్రం కడప జిల్లా పులివెందులకు చెందిన బాల జగన్నాథ్ రెడ్డి శ్రీ మహానందీశ్వర స్వామివారి దర్శనార్థం శుక్రవారం సాయంత్రం మహానందికి వచ్చారు.స్థానిక చిన్న కోనేరులో స్నానం చేస్తుండగా కోనేరులో బంగారు ఉంగరాన్ని పోగొట్టుకున్నారు.స్నానం అనంతరం చేతికి బంగారు ఉంగరం లేదన్న విషయాన్ని గమనించి ఆలయ అధికారులు దృష్టికి తీసుకెళ్లగా స్థానిక గిరిజన యువకులచే ఉంగరాన్ని వెతికించారు.హెూంగార్డు నాయక్,ఆలయ అధికారిణి లక్ష్మీదేవి బాధితునికి ఉంగరాన్ని అందజేశారు.దీంతో వారు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి .....

**కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 25** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ శాఖ ద్వారా గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రాయితీల రూపంలో స్వయం ఉపాధి అవకాశాలు తక్షణమే కల్పించే ఆర్థికంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో నేడు కడప కలెక్టరేట్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు మాట్లాడుతూ ఒకవైపు ఉద్యోగం లేక మరోవైపు పెళ్లిళ్లు కాక నిరుద్యోగ యువత చాలా ఇబ్బందులకు గురవుతూ అటు సొసైటీలోనూ ,ఇటు కుటుంబంలోనూ తీవ్ర ఒత్తిడికి గురై చాలామంది నిరుద్యోగ యువత మనస్థాపంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తక్షణమే తమరు ప్రత్యేక చొరవ చూపించి వారికి అండగా ఉండాలన్నారు. స్పందించిన మంత్రి గారు తక్షణమే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించి వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా రైతు సంఘాల సమైక్య సమాఖ్య అధ్యక్షులు చాగం రెడ్డి వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధుతుడికి ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి



**ఏలూరు/నూజివీడుచీఫ్ బ్యూరో,ఏప్రిల్ 25: పల్లె వెలుగు** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గ ృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గం పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంచగల వెంకట లక్ష్మణరావు గారు అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారి ద ృష్టికి తీసుకురాగా శుక్రవారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 4.5 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందరరేగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు జిల్లా సమాచార శాఖ, ఏలూరు వారిచే విడుదల

## వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలి..!



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడపచీఫ్ బ్యూరో, ఏప్రిల్ 25 : పల్లె వెలుగు** వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్ల సన్నద్ధతపై.. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని ద ృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప నగరానికి తాగునీటి అవసరాలను ద ృష్టిలో కొరత లేకుండా.. మైలవరం ప్రాజెక్టు ద్వారా ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద నీటిని నిలచేసి పొదుపుగా వాడుకునే చర్యలు చేపట్టాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.

మే నెల నాటికి పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమ ృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసేలా ద ృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు.

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్ డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గనారు

## పహల్గామ్ ఉగ్రవాద దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**సిద్ధవటం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్** జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లో పర్యటకులపై ఉగ్రవాదులు దాడులకు నిరసనగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయ కర్త అతికారి క్రిష? ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీ శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మాధవరం-1 గ్రామ పంచాయతీలోని పార్వతీపురం గ్రామం శ్రీ భద్రావతి భావనారాయణ గుడి వద్ద నుండి మాధవరం-1 బస్టాండు వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## తెలుగుదేశం ప్రభుత్వంలోనే దళితుల అభివ ృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే గీత జయసూర్య.

**నందికొట్కూరు రూరల్, ఏప్రిల్ 25, ( పల్లె వెలుగు )** దళితజాతికి సహాయం చేసిన వారికి ఎప్పటికి అండదండగా ఉండాలని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో దళితులపై దాడులు, మ ృత దేహాలను డోర్ డెలివరీ చేసి అరాచక పాలన సాగించారన్నారు. దళితులను ఊచ కోత కోసిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాదే అన్నారు. దళితుల సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి దోచుకుతిన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దళితుల సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. అనంతరం మాదిగ ఉద్యోగులు ఎమ్మెల్యే జయసూర్యను దుశ్శాలువ వేసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సుబ్రమణ్యం శర్మ, గోరుకల్లు డ్యామ్ ఈ ఈ శుభ కుమార్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఈ ఈ రాజన్ బాబు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి ఈ ఈ లు చంద్రశేఖర్, తిమ్మయ్య, జె ఈ ఈ లు వీరమ్మ, మనోహర్,చిన్న రాజా , జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు, డాక్టర్ రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## టపాసుల యజమానులు ప్రమాదాలపై జాగ్రత్త వహించాలి

### లేబర్ ఆఫీసర్ ప్రసాద్

**కమలాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 25** తపాస్ టపాసులు విక్రయించే గోడన్ యాజమాన్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమలాపురం లేబర్ ఆఫీసర్ ప్రసాద్ తెలిపారు శుక్రవారం పాపాగ్ని సమీపం లో ఉన్న శ్రీ వాణి కాకర్స్ గోడన్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వేసవి కాలం ద ృష్టిలో ఉంచుకొని, మండుతున్న ఎండల ద ృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకోవాలన్నారు శ్రీవాణి క్రాకర్స్ మార్ట్, కమలాపురం నందు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త గా చర్యలు తీసుకోవాలని సంబందిత యజమానికి తెలియజేశామన్నారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు సంబవించకుండా చూసుకోవాలని, తీవ్రమైన పండవేడికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తగిన జాగ్రత్తలు పాటించకపోతే సులువుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అలా సలహాలు సూచనలు జాగ్రత్తలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## అట్టహాసంగా ప్రారంభమైన చలో వరంగల్ పాదయాత్ర..

**ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి.**
**పాదయాత్ర ప్రారంభించిన ములుగు**
**మాజీ జెడ్పీ చైర్మన్ ప్రస్తుత నియోజకవర్గ**
**ఇన్చార్జ్ గౌరవ శ్రీమతి బడే నాగజ్యోతి...**
**జనం గుండె ల చప్పుడుగా సభ వేదికను**
**విజయవంతం చేయాలని పిలుపు..**

**ములుగు జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 25 పల్లె వెలుగు** వెంకటాపూర్. (రామప్ప)శుక్రవారం. ములుగు జిల్లా. వెంకటాపూర్ (రామప్ప) మమండల కేంద్రంలోని హనుమాన్ గుడి ముందు నుండి చలో వరంగల్ .%దీ.=.ా%. పార్టీ (25వ. )రజతోత్సవ., సభకు పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిలి. అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభను గ్రామ గ్రామాన పండగ వాతావరణం .ఇప్పటికే సిద్ధమవుతున్న పల్లెలు పట్టణాలు. దేశంలోనే అతిపెద్ద సభగా రికార్డు స ృష్టించే అవకాశం ఉందని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 27వ తేదీ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి. లో నిర్వహించే రజితోత్సవ సభకు సుమారు 1300 ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అన్నారు. సమైక్య రాష్ట్రంలో పాలకులంతా ఏ పార్టీ అయినా తెలంగాణను అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేక తనకున్న అన్ని పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ..2021 ఏర్పాటు చేసిన పార్టీ %దీ.=.ా%. పార్టీ ఆ పార్టీ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 10 సంవత్సరాల తెలంగాణ సుభిక్షం పాలన చేసిన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో చలో వరంగల్. ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వరంగల్ జరిగే 25వ సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు వెంకటాపూర్ మండల నాయకులు పాదయాత్ర ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు రజితోత్సవ సభను విజయవంతం చేయుటకు సబ్బండవర్గాలు ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ మాజీ మండల అధ్యక్షుడు అర్జున నాయక్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ మండల కార్మిక శాఖ అధ్యక్షులు మహేందర్ మైనార్టీ అధ్యక్షులు అస్లాం మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పట్టణ అధ్యక్షులు నర్రా భద్రయ్య లక్ష్మీదేవి పేట మాజీ సర్పంచ్ గట్టు కుమార్ మాజీ ఎంపిటిసిలు సర్పంచులు ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎస్ఎస్ డాన్స్ స్టూడియో ప్రారంభం: నిర్వాహకుడు సునామీ శివ

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఏప్రిల్ 25:** మండల కేంద్రంలోని స్థానిక నీలాద్రి కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ నందు నేడు 26-04-2025 శనివారం ఎస్ ఎస్ డాన్స్ స్టూడియో సమ్మర్ క్లాసుల ప్రారంభమవుతాయని నిర్వాహకుడు సునామి శివా ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ముఖ్యంగా విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున వారికి న ృత్య కళాకార నైపుణ్యం కొరకు డాన్స్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు సాయంత్రం 4-30 నిమిషాల నుండి 6:30 నిమిషాల వరకు క్లాసులు నిర్వహిస్తామని అలానే ఆదివారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు మరియు సరిహద్దు కరా?టక గ్రామాల వారు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. డాన్స్ కోర్సులు ఫోక్ బ్రేక్ వేస్ట్రన్ జిమ్నాస్టిక్స్ సెమీ క్లాసికల్ జానపదం సినీ తదితర డాన్సులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## టిప్పర్ ఢీకొని వ్యక్తి మ ృతి

**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు** ఏప్రిల్ 25 : కుప్పం మండలం బంగారు నత్తం సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వేం డుగాంపల్లి గ్రామానికి చెందిన ముత్తు అనే వ్యక్తి చనిపోయాడు. వివరాల్లోకి వెళితే ముత్తు బైక్ పై వస్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొంది. ఢీకొన్న వెంటనే ముత్తు చనిపోయాడు. అనంతరం స్థానికులు కుప్పం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదం ఏర్పడిన స్థలానికి చేరుకున్నారు. పోలీసు దర్యాప్తులో పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.



## ప్రజా పాలనలో అభివ ృద్ధి సుభిక్షం

**వెల్దండ:**-రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో గ్రామాల,గిరిజన తండాల్లో సంక్షేమ పథకాలను అమలు జరిపి ప్రజలకు అభివ ృద్ధిని సుభిక్షం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏఐసీసీ పిలుపు మేరకు గానుగట్టు తండాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలోనే గ్రామీణ ప్రాంతాలలో,గిరిజన తండాల్లో దళిత,గిరిజన,అణగారిన వర్గాల ప్రజలకు అనేక రాజ్యాంగ హక్కులతో ఆర్థిక, రాజకీయ,సామాజిక రంగాలలో అభివ ృద్ధితో పాటు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించిందని ఆయన పేర్కొన్నారు.

గత బిఆర్ఎస్ పాలనలో ప్రజాభివ ృద్ధిని ఆటకెక్కించి దళారుల చేతిలో రాష్ట్ర సంపదను దాచిపెట్టి దొంగచాటుగా కెసిఆర్ కుటుంబం దారి మళ్ళించమే కాకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ఆర్థిక లోటును అధిగమించి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రజాపాలనలో నెరవేరుస్తూ ప్రజలకు అభివ ృద్ధిని సార్థకం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదోడి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,మాజీ సర్పంచ్ పత్యానాయక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర శ్రీను, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,మహిళా నాయకురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.



